

దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు 6లో..
జీడీకే 7ఎల్ఈపీ మృతులకు ఘన నివాళి 6లో..





పూడికతో నిండిపోయిన డ్రైనేజీ

రామగుండంలో పారిశుధ్య లోపం

- రికార్డుల్లోనే కార్మికులు.. పనుల్లో కరువు
- శానిటేషన్ విభాగంలో 50మంది పేర్లు.. విధులు మాత్రం ఇతర చోట్ల
- సింగరేణి, రాజీవ్ రహదారిపై పనులకు బల్దియా కార్మికులే..
- వర్షాకాలంలో అత్యవసర పనులకు కార్మికులు లేని దుస్థితి

కోల్‌సిటీ, జూన్ 16: రామగుండం అంటే ఒకప్పుడు పారిశుద్ధ్యానికి పేరు.. ఒక్క శానిటరీ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణలోనే శానిటేషన్ జరిగేది. లిట్టర్ ఫ్రీ జోన్(చెత్తరహిత ప్రాంతం) ఉన్న రోజుల నుంచి లిట్టర్ జోన్లు(చెత్త ఉన్న ప్రాంతాలు)గా మారిన పరిస్థితి నెలకొంది. రామగుండం నుంచి ఫైటింక్లయిన్‌కాలనీ వరకు ఎక్కడ చూసినా చెత్త కుప్పలే. పూడికతో నిండిన డ్రైనేజీలు, చెట్ల పొదలు రామగుండం పారిశుద్ధ్యాన్ని వెక్కిరిస్తున్నాయి. పారిశుధ్య పనులు జరిగినట్టు ఫోటోలు అంతర్గత గ్రూపుల్లో పెట్టడం తప్పిస్తే క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ జరగని పరిస్థితి ఉంది. 448మంది అవుట్ సోర్సింగ్ కార్మికులు పారిశుధ్య విభాగంలో పని చేస్తున్నట్టు రికార్డులు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులకు కార్మికులు లేరనే పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు కాంట్రాక్టర్ నిర్వహించాల్సిన రాజీవ్ రహదారి నిర్వహణను కూడా కార్పొరేషన్ పారిశుధ్య విభాగం భుజాన వేసుకుంది. ఇక అధికారుల పర్యటనలు ఉన్నాయనే కారణంగా సింగరేణి ఏరియాల్లో పారిశుధ్య నిర్వహణ కూడా కార్పొరేషన్ నెత్తిన వేసుకోవడంతో అసలుకే మోసం ఏర్పడింది.

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో 50 డివిజన్లలో కార్పొరేషన్ సేవలందించాల్సి ఉంది. 2.5లక్షల జనాభా కలిగిన కార్పొరేషన్ 93 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఇందులో సింగరేణి, ఎన్‌టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, జెన్‌కో, రైల్వే వంటి పరిశ్రమలు తమ కాలనీలు, టౌన్ ‌షిప్‌లలో సొంతంగా పారిశుధ్య నిర్వహణ చేసుకుంటున్నాయి. ఫైటింక్లయిన్‌కాలనీ, గోదావరిఖని లోని ఫైవింక్లయిన్, తిలక్‌నగర్, విఠల్‌నగర్, జవహర్‌నగర్, రమేష్‌నగర్, హనుమాన్‌నగర్, శివాజీనగర్, జీఎంకాలనీ, సీఎస్‌పీ కాలనీ, ఐబీ కాలనీ, పవర్‌హౌస్‌కాలనీల్లో సింగరేణి సంస్థనే పారిశుధ్య నిర్వహణ చేస్తుంది. సెక్టార్-1, సెక్టార్-2 ప్రాంతాలుగా విభజించి పారి శుధ్య పనులు చేస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ మొత్తంగా 30 డివిజన్లలో పూర్తి స్థాయిలో పారిశుధ్య నిర్వహణ చేస్తుంది. ఇందుకు గాను పారిశుధ్య విభాగంలో 448మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు పని చేస్తున్నారు. స్వీపర్లు, చెత్త లిఫ్టర్లు, డ్రైన్‌క్లీనర్లు, ట్రాక్టర్లు, ట్రాలీలు, ఇతర వాహనాల డ్రైవర్లు పని చేస్తున్నారు. 50డివిజన్లను 12జోన్లుగా విభ జించి పారిశుధ్య పనులు అప్పగించారు. ఇందులో ముగ్గురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు బాధ్యతలు ఉన్నాయి.

● రికార్డుల్లోనే కార్మికులు...

రామగుండం నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగంలో గతంలో 360మంది పని చేయగా ఇప్పుడు 448మంది పని చేస్తున్నారు. ఇందులో 60మంది వరకు పారిశుధ్యంతో సంబంధం లేని విభాగాల్లో వినియోగించుకుంటున్నారు. గతంలో పారిశుధ్య విభాగానికి కార్మికుల సంఖ్య తక్కువగా ఉందని, కొత్తగా కార్మికులను నియమించుకునేందుకు అనుమతి ఇవ్వాలంటూ కార్పొరేషన్ కోరగా 84మందికి అవకాశం కల్పిం చారు. ఇందులో 50మంది రిక్షా కార్మికులు కాగా, మిగతా 34మందికి రూ.2లక్షల నుంచి రూ.3లక్షల రేటు పెట్టి అమ్ముకున్నారు. అప్పటి నుంచే సమస్యలు మొదలయ్యాయి. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పందుల పెంపకందారులకు అవకాశం ఇవ్వాలని పేర్కొనగా వారికి ఇవ్వకుండా పనులు అమ్ముకున్నారు. కార్పొరేషన్‌లోని 448మందిలో సుమారు 60మందికిపైగా ఆ విభాగంతో సంబంధంలేని పనులకు అప్పగించారు. వీఆర్ఏలు విధులు లేక ఖాళీగా ఉంటుండగా పారిశుధ్య కార్మికులనే ఇతర పనులకు వినియోగించుకుంటున్నారు. కేవలం ట్రేడ్ లైసెన్స్‌ల వసూళ్ల పనులకే ఐదుగురిని అప్పగించారు. వాహనాల సంఖ్య కంటే డ్రైవర్ల సంఖ్య అధికమైంది. వారసత్వ పనులపై విధుల్లో చేరిన అవుట్ సోర్సింగ్ కార్మికులను మళ్లీ పారిశుధ్య పనులకు కేటాయించక పోవడంతో ఫీల్డ్‌పై కార్మికుల కొరత ఏర్పడింది. ఇలా 30మందిని ఇతర పనులకు నియమించారు.

● సింగరేణి నిర్వహించాల్సిన చోట..

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో సింగరేణి, ఎన్‌టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్‌కు సంబంధించి పారిశుధ్య నిర్వహణపై గతంలో హద్దులు ఉండేవి. ప్రస్తుతం కలెక్టర్లు, అధికారుల పర్యటనలు ఉన్నాయనే కారణంగా కార్పొరేషన్ అధికారులు సింగరేణి ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను మున్సిపల్ కార్పొరేషన్ చేస్తున్నారు. మున్సిపల్ జంక్షన్ నుంచి ఫైవింక్లయిన్ వరకు మెయిన్ రోడ్డు, చౌరస్తా నుంచి ఆర్‌సీఓఏ క్లబ్, ఐబీ కాలనీ నుంచి పవర్‌హౌస్‌కాలనీ, పోలీస్ స్టేషన్ నుంచి తిలక్‌నగర్, రమేష్‌నగర్ నుంచి విఠల్‌నగర్, తిలక్‌నగర్ నుంచి డౌన్ ఏరియా వంటి సింగరేణి ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషనే పారిశుధ్య పనులు నిర్వహిస్తుంది. ప్రస్తుతం కార్పొరేషన్‌లో పూర్తి స్థాయి డ్రైన్ క్లీనర్లు, లిఫ్టర్లు అందుబాటులో లేరు. రేపు వర్షాకాలం సీజన్ ప్రారంభమైతే అత్యవసర పనులకు కూడా కార్మికులు లేని దుస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

● లోపించిన పర్యవేక్షణ..

రామగుండం మున్సిపాలిటీలో గతంలో కార్మికుల సంఖ్య తక్కువగా ఉన్నా పారిశుధ్య పనులకు ఆటంకం కలిగేది కాదు. ప్రస్తుతం 448మంది పని చేస్తున్నా పారిశుధ్య నిర్వహణపై సరైన పర్యవేక్షణ లేకపోవడం, కార్మికులను పూర్తి స్థాయిలో వినియోగించుకోలేకపోవడం వంటి లోపాలతో పారిశుధ్య చర్యలు కుప్ప అయ్యాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు ఉదయం విధుల్లోకి వచ్చి ఫోటోలు తీసి అంతర్గత గ్రూపుల్లో అప్‌లోడ్ చేసి జారుకుంటున్నారు. కమిషనర్ మొదలు శానిటరీ ఇన్‌స్పెక్టర్ల వరకు పూర్తిస్థాయిలో పారిశుధ్యంపై దృష్టి పెట్టడంలేదనే విమర్శలున్నాయి. ఏయే జోన్‌లో గతంలో ఎంత మంది కార్మికులు పని చేసేవారు, ఇప్పుడు ఎంత మంది పని చేస్తున్నారు అనే పరిశీలించిన వారు లేని పరిస్థితి. గోదావరిఖని పట్టణంలోని ఒక జోన్‌లో ట్రాక్టర్‌లో చెత్త ఎత్తేందుకు ఇద్దరు కార్మికులతోనే సర్దుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఒక జోన్‌లోనైతే నాలుగు డివిజన్లకు ఇద్దరే డ్రైన్ క్లీనర్లు పనిచేస్తున్నారు. గతంలో ఉన్న సిబ్బంది ఇప్పుడెందుకు లేరని, సిబ్బంది పెరిగినా పనులు ఎందుకు జరుగుతలేవనే పరిశీలించిన పరిస్థితులేవనే విమర్శలున్నాయి.

● రాజీవ్ రహదారికి కార్పొరేషన్ కార్మికులే..

రాజీవ్ రహదారి నిర్వహణ హెచ్‌కేఆర్ సంస్థ నిర్వహించాల్సి ఉండగా రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో మాత్రం కార్పొరేషనే చేస్తుంది. బీ పవర్‌హౌస్ గడ్డ నుంచి గంగానగర్ వరకు ప్రతి రోజు పదుల సంఖ్యలో కార్మికులను వినియోగిస్తున్నారు. పలు సందర్భాల్లో రాజీవ్ రహదారిపై పనులు చేసి మున్సిపల్ కార్మికులు ప్రమాదాల బారిన పడి కాళ్లు చేతులు విరగొట్టుకున్నారు.



చెత్తలో పందుల స్వైర విహారం

బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లిటౌన్, జూన్ 16: జిల్లా కలెక్టర్‌గా కోయ శ్రీ హర్ష ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా నారాయణపేట కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కోయ శ్రీహర్ష కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను ఆర్డీవో బి.గంగయ్య, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, పెద్దపల్లి తహసీల్దార్, కలెక్టరేట్ వివిధ సెక్షన్‌ల పర్యవేక్షకులు, సిబ్బంది,అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

19న తైబజార్ వేలం

పెద్దపల్లిటౌన్, జూన్ 16: పెద్దపల్లి మున్సిపాలిటీ తైబజార్ వేలం ఈనెల 19న నిర్వహిస్తున్నట్లు మేనేజర్ శివప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంకు గాను 20 జూన్ 2024 నుంచి 31 మార్చి 2025 వరకు తై బజార్ వేళం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం ఈనెల 19లోపు ఆసక్తిగల కాంట్రాక్టర్లు 50 వేల రూపాయల డిపాజిట్‌తో మున్సిపల్ కార్యాయలంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మున్సిపాల్టీకి ఏలాంటి పన్నులు బకాయిలున్న ఈ వేలానికి అనర్హులని, వేలం పాటలో తైబజార్ దక్కించుకున్నవారు. మూడు రోజుల్లో పాటలో 50 శాతం కార్యాలయంలో డిపాజిట్ చేయాలని, అలాగే 25 శాతం డిసెంబరు ఆఖరిలోగా, మిగతా 25శాతం ఫిబ్రవరి చివరికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. 9నెలల పాటు కాలం ఉంటుందని, తైబజార్ దక్కించుకున్న వారి దరఖాస్తుతో డిపాజిట్ చేసిన 50 వేల రుపాయలు తిరిగి ఇవ్వబడదని, వేలం దక్కని వారి డిపాజిట్ తిరిగి ఇవ్వబడుతుందన్నారు. ఏలాంటి కారణాలు, అడ్డంకులు వచ్చినా వారి వారసత్వం మున్సిపాల్టీకి చెల్లించాల్సిన మొత్తం చెల్లించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమస్తే తైబజార్ కాంట్రాక్ట్ రద్దు చేయబడుతుందని పేర్కొన్నారు.

మల్లన్న జాతరకు కిక్కిరిసిన భక్తులు



పట్నాలు వేస్తున్న ఒగ్గు పూజారులు

ఓదెల, జూన్ 16 : జిల్లాలో ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రం భ్రమరాంబ శ్రీ మల్లికార్జునస్వామి క్షేత్రానికి ఆదివారం వివిధ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. రోహిణి కార్తె ముగిసిపోయి మృగశిర కార్తెలో వర్షాలు కురవక పోవడం వల్ల వ్యవసాయ పనులు ప్రారంభం కాలేదు. దీంతో భక్తులు తమ మొక్కులను అప్పగించేందుకు వివిధ జిల్లాల నుంచి తరలిరావడంతో జాతర ప్రాంగణం, పరిసరాలన్ని కూడా కిక్కిరిసిపోయాయి. కోడె మొక్కులను, పట్నాలను, బోనాలు తదితర మొక్కులను సమర్పించారు. బండారి పోచమ్మ, మదన పోచమ్మ తల్లుల వద్ద మహిళలు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో తీవ్రమైన ఎండలకు సైతం భక్తులంతా వేచి ఉండి ఇబ్బందులకు గురయ్యారు.

కార్మికుల సమస్యల పరిష్కరించాలి

- 24న చలో కలెక్టరేట్ - ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న ఐ కృష్ణ

కళ్యాణ్‌నగర్, జూన్ 16: రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈనెల 24న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని గాంధీనగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికవర్గానికి అనేక హామీలు ఇచ్చిందని, ఆ హామీలను వెంటనే అమలు చేయాలని, పంచాయతీ, మున్సిపాలిటీ, సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఇప్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.26వేల వేతనం ఉండే విధంగా జీవోలను గెజిట్ నోటిఫికేషన్ చేసి అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఈదునూరి నరేష్, వెంకన్న, అశోక్, శంకర్, రాంకీ, దుర్గయ్య, బుచ్చయ్య, శ్రావణ్, బుచ్చమ్మ, లింగమూర్తి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో అపూర్వ సమ్మేళనం



ఖనిలో శ్రీరామ విద్యాలయం పూర్వవిద్యార్థుల సమ్మేళనం

కోల్‌సిటీటౌన్, జూన్ 16: గోదావరిఖని విద్యానగర్‌లోని శ్రీరామ విద్యాలయం 2003-04 బ్యాచ్‌కి చెందిన 10వతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. 20 ఏళ్ళ తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిననాటి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిట్టల మొండయ్య, ఇస్మాయిల్, రమేష్, శ్రీనివాస్, కొమురయ్య, పూర్వ విద్యార్థులు నవీన్‌కుమార్, సాగర్, రాకేష్, సందీప్, మహేందర్, రాజ్‌కుమార్, జహంగీర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం.. కాపాడిన పోలీసులు

ఫైటింక్లయిన్‌కాలనీ, జూన్ 16: గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు వచ్చిన మహిళను పోలీస్ సిబ్బంది కాపాడారు. గోదావరిఖనికి చెందిన కేతమ్మ సాయంత్రం బ్రిడ్జి మీద నుంచి నదిలో దూకేందుకు ప్రయత్నించింది. చెక్‌పోస్టులో డ్యూటీలో ఉన్న హెడ్‌కానిస్టేబుల్ జంపయ్య, కానిస్టేబుల్ నరేందర్‌లు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ కలహాలతో కలత చెందిన కేతమ్మ ఆత్మహత్యకు యత్నించింది.

కాట్నపల్లి ఘటనలో నిందితుడికి కఠినశిక్ష పడేలా చర్యలు

-ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు బదిలీ చేశాం - మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

పెద్దపల్లిటౌన్, జూన్ 16 : సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైస్‌మిల్‌లో జరిగిన సంఘటన అమానుషమని, నిందితుడికి చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్‌బాబు, రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఆదివారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైసు మిల్లు వద్ద ఈనెల 13న ఆరేళ్ళ చిన్నారిపై జరిగిన ఘటన ప్రదేశాన్ని మంత్రులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, సీతక్క పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, చింతకుంట విజయరమణారావులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తల్లిదండ్రుల మధ్య నిద్రపోతున్న చిన్నారిని ఎత్తుకెళ్లి రైస్ మిల్లులో పని చేసే బీహార్‌కు చెందిన వ్యక్తి అత్యాచారం చేసి హత్య చేశాడని మంత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎంపీ, సహచర ఎమ్మెల్యేలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ మరింత భద్రత కల్పన, నిఘా పెంపు, డ్రగ్స్ మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి దురలవాట్లకు గురైన వారిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. నేరం చేసిన వ్యక్తులకు వెంటనే శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు బదిలీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడినవారు ఇటు వంటి దారుణాలకు పాల్పడుతున్నారన్నారు. డ్రగ్స్, గంజాయిని ఉక్కు పాదంతో అణచి వేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని, వ్యక్తి ఆరోగ్యంతో పాటు సమాజానికి సైతం డ్రగ్స్, గంజాయి నష్టం చేస్తున్నాయని వివరించారు. ప్రతి ఇంటిలో పని చేసే డొమెస్టిక్ హెల్పర్, ప్రతి పరిశ్రమలో పనిచేసే వర్కర్ల బ్యాక్ గ్రౌండ్‌చెక్ చేసిన తర్వాతే వారికి ఉపాధి కల్పించాలని సూచించారు. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం ఎవరూ తీర్చలేరని, ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు చిన్నారి తండ్రికి ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌తో చర్చించి ఉద్యోగం కల్పించనున్నట్లు, వారికి ఇంటి నిర్మాణానికి స్థలంతో పాటు ఇల్లు మంజూరు, ఆ తల్లిదండ్రుల వద్ద ఉన్న మరో చిన్నారి చదువు బాధ్యతలను సైతం ప్రభుత్వం తీసుకుంటుందని వారు స్పష్టం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ సుల్తానాబాద్‌లో జరిగిన చిన్నారి సంఘటన పట్ల యావత్ రాష్ట్రం దిగ్భ్రాంతికి గురిచేసిందని, సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆ ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. బాధిత కుటుంబానికి సంబంధిత రైస్‌మిల్ నుంచి ఐదున్నర లక్షల రూపాయల పరిహారం, అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రిని కలిసి చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున మరో రెండున్నర లక్షల పరిహారం అందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 200లకు పైగా రైస్ మిల్లులు ఉంటాయని, చాలా కాలంగా సీజన్ సమయంలో ఒరిస్సా బీహార్, మధ్యప్రదేశ్ నుంచి కార్మికులు ధాన్యం కొనుగోలు సమయాల్లో వచ్చి పని చేస్తారని, ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగలేదని, దీని పట్ల చాలా బాధపడుతున్నామని అన్నారు.

ఈ పర్యటనలో మంత్రుల వెంట కలెక్టర్ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, డీసీపీ ఎం.చేతన, ఏసీపీలు గజ్జి క్రిష్ణ, రమేష్, సీఐ క్రిష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలి

- సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు - సీపీ శ్రీనివాస్

కోల్‌సిటీ, జూన్ 16: బక్రీద్ పండుగను రామగుండం కమిషనరేట్ ప్రజలంతా సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు.

రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మసీదులు, దర్గాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బందోబస్తు విధులకు హాజరయ్యే అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశామన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా గత 15రోజులుగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తూ అక్రమ రవాణా జరగకుండా నివారిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు. కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది మొత్తం బక్రీద్ బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు వచ్చినా, ప్రజలు అట్టి పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తూ అట్టి పోస్టుల్లో నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు.

సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని, వాటి గురించి ముందుగా ఎటువంటి సమాచారం తెలిసినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్టు చేసినా, ఫార్వర్డ్ చేసినా, వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

- బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి



శ్రావ్యాంజలిని, కోచ్ కుమార్‌లను సన్మానిస్తున్న కందుల సంధ్యారాణి

కోల్‌సిటీటౌన్, జూన్ 16: మహిళలు, యువతులు గ్రామీణస్థాయి నుంచి జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని బీజేపీ రామగుండం ఇన్‌చార్జీ, పాలకుర్తి జడ్‌పీటీసీ కందుల సంధ్యారాణి ఆకాంక్షించారు. ఇటీవల కర్ణాటక బాగల్ కోర్టులో జరిగిన సౌత్‌జోన్ ఖేలో ఇండియా ఉమెన్స్ వూషూ లీగ్ పోటీలలో గోదావరిఖనికి చెందిన శ్రావ్యంజలి తెలంగాణ తరుపున బంగారు పతకం సాధించిన సందర్భంగా ఆదివారం గోదావరిఖని మార్కండేయకాలనీలోని వూషూ ఇన్‌స్టూట్‌లో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి శ్రావ్యంజలిని, కోచ్ కుమార్‌లను శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఖేలో ఇండియా పోటీలో సాండా ఫైటింగ్(ఫుల్ కాంటాక్ట్) జూనియర్ 60కేజీ విభాగంలో తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా తరుపున మొదటి సారిగా బంగారుపతకం సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వుషూ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కుమార్, తల్లిదండ్రులు సిగిరి నరేష్, లావణ్య, బీజేపీ నాయకులు కోడూరి రమేష్, ఫైతరీ రాజు, కందుల పోషం, బాలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

ఉద్యోగ అవకాశాలు

★ యాదగిరి గుట్ట హైదరాబాద్ లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు మంచి నైపుణ్యము గల యువకులు కావలెను. జీతం : 10,000 నుండి 30,000 వరకు ఆసక్తి గలవారు సంప్రదించగలరు. షరతులు వర్తిస్తాయి. సంప్ర : సెల్ : 97011 16106, 99638 74875
AJK-185880

CHANGE OF NAME

I, SYED EMRAN, S/O. SYED AFSAR, R/O. H.NO.4-28, GUNDI, RAMADUGU MANDAL, KARIMNAGAR DISTRICT. HAVE CHANGED MY NAME AS " SYED IMRAN AHMAD " S/O. SYED AFSAR.
AJK-15579


3 + 2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి
కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00
సంధ్య 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 8.00am
శాంతి 70 - నారాయణగూడ 9.00pm
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30

నరసింహుడి సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, జూన్ 16: ధర్మపురి లక్ష్మీ నరసింహాని సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. జేష్ఠ శుద్ద దశమి తోడుగా సెలవు దినం కావటం వల్ల క్షేత్రానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరిం చారు. అక్కడి నుండి భక్తులు నేరుగా శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, అను బంధ ఆలయాలకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. భక్తులు వివిధ రకాల పూజల టిక్కెట్లు కొనుగోలు చేశారు. అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్య కళ్యాణం పూజలు చేయించారు. యమధర్మరాజు ఆలయం వద్ద భక్తులు గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. అందంగా పూలతో స్వామి వారలను అలంకరణ చేశారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు నిత్య పూజలు అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి, నరసింహమూర్తి, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

విద్యుదాఘాతంతో మూడు ఎడ్లు మృతి

బీర్‌పూర్, జూన్ 16: బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామ శివారులో ఆదివారం ఉద యం విద్యుదా ఘాతంతో మూడు ఎడ్లు మృత్యువాత ప డ్డాయి. శనివా రం రాత్రి ఈదురు గాలులకు తుంగూర్ కండ్లపల్లి గ్రామాల మధ్య ఉన్న విద్యుత్ స్థంభాలు విరిగి పడి పో యాయి. కండ్లపల్లి గ్రామానికి చెందిన నారపాక సుధాక ర్, నారపాక లక్ష్మీనా రాయణ, పూదరి రాయమ ల్లుకు సంబంధించిన ఎడ్లు మేత కోసం వెళ్తూ విద్యుత్ వైర్లకు తగలడంతో షాక్ కొట్టి మృతి చెందాయి. విద్యుత్ శాఖ అధికారులు మృతి చెందిన ఎడ్లను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మల్లాపూర్, జూన్ 16: మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన గంధం లింగన్న(50)అను వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గంధం లింగన్న కొన్ని రోజుల నుం చి కిడ్నీ సమస్యతో బాధ పడుతున్నాడు. ఈనెల 13న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. లింగన్న భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.


సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
CHANDU ENTERTAINMENTS 9912499933

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SRI VIJAYA FILMS

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



OCEAN FILM ENTERTAINMENT/THROUGH-V.R.KOLLI-8497761038/9666973749

SUPER HIT నేడే చూడండి



PVR ఎస్2 70ఎంఎం ఎ/సి - వరంగల్

SUPER DUPER BLOCK BUSTER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,6.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,6.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,6.00
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.30,9.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 2.30,9.15
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

» విదేశాలకు భారీ వాహనాల ఎగుమతి
» అదుపులోకి తీసుకున్న వరంగల్ పోలీసులు
» 70 లక్షల విలువైన ఐదు కార్లు స్వాధీనం

మట్టెవాడ, జూన్ 16: ఫైనాన్షియర్ల ముసుగులో కార్లు, టిప్పర్లు, జేసీబీ వంటి భారీ వాహనాలను మోసపూరితంగా కొనుగోలు చేసి నెదర్లాండ్, దక్షిణాఫ్రికా, కాంబోడియా వంటి దేశాలకు విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి తెలిపారు. ఆదివారం వరంగల్ మట్టెవాడ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తురకలకుంట గ్రామానికి చెందిన వరికుప్పల దశరథ్, పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం వసంతనగర్ చిన్నదుర్గం సందాన్, రంగారెడ్డి జిల్లా మేడ్చల్ మండలం జగద్గిరిగుట్టకు చెందిన కొశెట్టి రాకేశ్, హైదరాబాద్ సంతోష్‌నగర్ ఓల్డ్ సిటీకి చెందిన మహ్మద్ జాబీర్‌లు ఈ దందాకు తెరలేపారన్నారు. వీరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో... ఆర్థిక ఇబ్బందుల కారణంగా భారీ వాహనాలు అమ్మకానికి పెట్టుకున్న కొంతమంది యజమానుల నుంచి వాహనాలు కొనుగోలు చేసేవారని చెప్పారు. వాటికి సంబంధించిన ఈఎంఐలు తామే కడతామని నమ్మించేవారన్నారు. అలా కొన్న వాహనాలను ఇతరులకు విక్రయించడమో లేక స్క్రాప్ కింద అమ్మడమో చేసేవారని వివరించారు. అలాగే ముంబాయిలోని కొన్ని బృందాల ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేవారని డీసీపీ వెల్లడించారు. ముఠా సభ్యులు గతంలో హైదరాబాద్ పోలీసులకు పట్టుబడి సుమారు 16 నెలలు జైలుకు వెళ్లారని, విడుదలయ్యాక కూడా అదే తరహాలో నేరాలకు పాల్పడుతున్నారని స్పష్టం చేశారు. 2023లో వరంగల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో సుమారు నాలుగున్నర కోట్ల విలువైన వాహనాలను మోసపూరితంగా తీసుకొని నెదర్లాండ్, సౌతాఆఫ్రికా, కాంబోడియా లాంటి దేశాలకు ఎగుమతి చేశారని తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున వరంగల్ హనుమాన్‌జంక్షన్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకొని, 5 కార్లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

‘నాలా’ ఎలా?



(మొదటి పేజీ తరువాయి)

చెల్లించాలి. ధరణి రాక ముందు ఆర్డీవో స్థాయిలో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేస్తూ నాలా చార్జీలు వసూలు చేసే వారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో భూముల విలువ ఆధారంగా 5శాతం, జీహెచ్ఎంసీ పరిధిలో 9శాతం చొప్పున తీసుకునేవారు. కానీ, తెలంగాణ ఏర్పాటు తర్వాత ధరణిని తీసుకొచ్చిన అప్పటి ప్రభుత్వం.. నాలా చార్జీలు చెల్లించేందుకు తొలుత ఆప్షన్ ఇవ్వలేదు. ఆ తర్వాత ఇచ్చినా.. ధరణిలో నమోదై ఉండి, ఎకరాలు, గుంటల చొప్పున నమోదై ఉన్న భూములకు మాత్రమే అవకాశం కల్పించింది. అనధికార లేఅవుటల్లో గజాల చొప్పున ఓపెన్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అలాంటి ఆప్షన్ లేకుండా పోయింది. ఉదాహరణకు ఒక ఊరి శివారులో వ్యవసాయ భూమి ఉంటే.. ధరణిలో అది ఫలానా సర్వే నంబర్‌లో ఉందని పేర్కొంటూ దాని విస్తీర్ణం ఎకరాలు, గుంటల్లో ఉంటుంది. ప్రస్తుతం ఇలాంటి భూమిని మాత్రమే వ్యవసాయేతర భూమిగా కన్వర్షన్ చేసుకునే వీలుంది. గతంలోనే లేఅవుట్‌గా మార్చి, సదరు భూమిని గజాల చొప్పున వేర్వేరు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసి ఉంటే.. ధరణిలో అది హౌసింగ్ సైట్ అనే పేరుతో చూపిస్తోంది. ఇలాంటి భూమికి నాలా చార్జీలు చెల్లించే అవకాశం లేకుండా పోయింది. దీంతో దశాబ్దాల క్రితం భూములు కొనుగోలు చేసిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆప్షన్ లేక సతమతం..

గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు శివారు ప్రాంతాల్లో దశాబ్దాల క్రితమే పెద్దఎత్తున అనధికార లేఅవుట్లు వెలిశాయి. వాటిలో ఓపెన్ ప్లాట్లను వేలాది మంది కొనుగోలు చేశారు. ఆయా స్థలాల్లో భవన నిర్మాణ అనుమతులకు వెళ్లిన సందర్భంలో భూమి విలువలో ఎల్ఆర్ఎస్ చార్జీల కింద 30శాతం, నాలా చార్జీల కింద మరికొంత వసూలు చేసే వారు. దీనికితోడు జీహెచ్ఎంసీ పరిధిలోనైతే చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్(సీఎల్‌యూ) పేరిట చార్జీలు తీసుకునేవారు. అయితే, తెలంగాణ ఏర్పాటు తర్వాత హెచ్ఎండీఏలో భవన నిర్మాణ అనుమతుల కోసం వెళ్లినప్పుడు కేవలం ఎల్ఆర్ఎస్ చార్జీలు మాత్రమే తీసుకుంటున్నారు. సదరు స్థలానికి నాలా చార్జీలు చెల్లించకపోతే.. ఆ ఫీజు చెల్లించి పత్రాన్ని తీసుకురావాలని సూచిస్తున్నారు. ధరణి వచ్చిన తర్వాత గుంటలు, ఎకరాల్లో ఉన్న భూముల కన్వర్షన్‌కు మాత్రమే ఆప్షన్ ఇచ్చిన ప్రభుత్వం... గజాల్లో ఉన్న స్థలాలకు సంబంధించిన ఆప్షన్ ఇవ్వకపోవడంతో చిన్న, మధ్య తరహా డెవలపర్లు, బిల్డర్లు తీవ్రంగా సతమతమవుతున్నారు. ఈ విషయమై గత ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ అసోసియేషన్ల ప్రతినిధులు అనేక మార్లు సంప్రదించినా.. ఫలితం దక్కలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి.. గజాల్లో ఉన్న స్థలాలకూ నాలా చార్జీలు తీసుకొని, భవన నిర్మాణ అనుమతులు ఇప్పించాలని వారు కోరుతున్నారు. దీన్ని అమలు చేస్తే ప్రభుత్వానికి రూ.వెయ్యి కోట్లకుపైగా ఆదాయం వస్తుందని పేర్కొంటున్నారు.

సమస్యను పరిష్కరించాలి

హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని అనధికార లేఅవుట్లలో భవన నిర్మాణాలు చేపట్టేందుకు పదేళ్లుగా పలువురు డెవలపర్లు, బిల్డర్లు ప్రయత్నం చేస్తున్నారు. కానీ అనుమతులు రాకపోవడంతో ఆయా స్థలాలన్నీ నిరుపయోగంగా మారుతున్నాయి. గత ప్రభుత్వంలో ధరణి తీసుకొచ్చి అదనపు చార్జీలను విధించి ఆదాయాన్ని పొందేందుకు రకరకాల మార్గాలను అప్పటి అధికారులు అన్వేషించారు. కానీ, ఆదాయం వచ్చే మార్గాలను గాలికి వదిలేసి.. ఉన్న చార్జీలను పెంచే ప్రయత్నం చేశారు. కొత్త ప్రభుత్వమైనా స్పందించి రియల్ ఎస్టేట్ రంగానికి గుదిబండగా మారిన నాలా సమస్యను పరిష్కరించాలి.

- ఎం.ప్రేమ్‌కుమార్, వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్

ఏఎఫ్‌సీఎస్‌పై నిరాధార ఆరోపణలు: టీజీఎస్‌ఆర్టీసీ

హైదరాబాద్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టం(ఏఎఫ్‌సీఎస్)పై నిరాధార ఆరోపణలు తగదని టీజీఎస్‌ఆర్టీసీ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఉన్నతస్థాయి కమిటీ సిఫారసు మేరకే ఏఎఫ్‌సీఎస్‌ను అమలు చేస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. డిజిటల్ టికెటింగ్ కోసం సాంకేతికను అందిపుచ్చుకునేందుకు కేంద్రం రూ.20.97 కోట్లను విడుదల చేసిందని పేర్కొన్నారు. ఏఎఫ్‌సీఎస్ కోసం 2022 నవంబరు 2న టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఇంటెలిజెంట్ టికెట్ యంత్రాల సరఫరా, డిజిటల్ టికెటింగ్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, నిర్వహణకు కావాల్సిన సర్వర్లు, మ్యాన్‌పవర్‌పై ‘ఛలో మొబిలిటీ’కి బాధ్యతలను అప్పగించాలని కమిటీ ప్రతిపాదించినట్లు వివరించారు. బస్సుల్లో యూపీఐ, డెబిట్/క్రెడిట్ కార్డులతో డిజిటల్ పేమెంట్స్, స్మార్ట్‌కార్డ్స్, మొబైల్ టికెట్స్, మొబైల్ బస్‌పాస్ సౌకర్యం కల్పించేందుకు ఈ వ్యవస్థ దోహదపడుతుందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుకు మహిళలకు స్మార్ట్‌కార్డ్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందుకు ఛలో మొబిలిటీ అనుభవం ఉపయోగపడుతుందని గుర్తించామన్నారు. దాంతో మార్చి 15న ఛలో మొబిలిటీకి లెటర్ ఆఫ్ ఇంటెంట్(ఎల్‌వోఐ) ఇచ్చామని తెలిపారు. కొన్ని డిపోల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తామని, అన్ని డిపోల్లో అమలుకు మూడు నెలల సమయం పడుతుందని వివరించారు. అసోం, బిహార్ రాష్ట్రాలతోపాటు.. ముంబై, ఇండోర్, జబల్‌పూర్ నగరాల్లో ఈ వ్యవస్థ కొనసాగుతోందని, ఒక్క ముంబైలోనే ఛలో మొబిలిటీ ద్వారా 11 లక్షల స్మార్ట్‌లు జారీ అయ్యాయని పేర్కొన్నారు.

సైబర్ బాధితులకు రూ.31.29 కోట్లు రికవరీ

» టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయెల్

హైదరాబాద్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా మోసపోయిన బాధితులకు రూ.31.29 కోట్ల సొమ్మును రికవరీ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్ శిఖాగోయెల్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీఎస్ఎల్ఎస్ఏ), టీజీసీఎస్‌బీ సంయుక్తంగా తీసుకున్న చర్యల వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీ నుంచి జూన్ 8 వ తేదీ వరకు రెండు లోక్‌అదాలత్‌లతో కలిపి రూ.31.29 కోట్లు రికవరీ చేసినట్లు ఆయన వివరించారు. సైబర్ మోసాలకు సంబంధించి నాలుగునెలల్లోనే కోర్టుల్లో 5,142 పిటిషన్లు నమోదు అయ్యాయని తెలిపారు. సైబర్ నేరాలపై టీజీసీఎస్‌బీ తక్షణమే స్పందిస్తూ బాధితుల సొమ్మును సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా చర్యలు తీసుకుంటున్నదని శిఖాగోయెల్ చెప్పారు. సైబర్‌నేరగాళ్లు కొల్లగొట్టిన సొమ్మును బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేస్తున్నప్పటికీ బాధితులకు తిరిగి అందించడంలో ఆలస్యం అవుతోందని ఆయన అన్నారు. ఇలాంటి కేసులను సీఆర్‌పీసీ సెక్షన్ 457 కింద నమోదు చేయడంతో పాటు దర్యాప్తునకు సంబంధించి స్టాండర్డ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)లను తయారు చేసి అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీలకు పంపినట్లు శిఖాగోయెల్ తెలిపారు.

యువకుడి ఉసురుతీసిన.. ఆన్‌లైన్ బెట్టింగ్

» 3 రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం.. ఆస్పత్రిలో ఆదివారం మృతి


భాను(ఫైల్)

రామాయంపేట, జూన్ 16: ఆన్‌లైన్ బెట్టింగ్ ఓ యువకుడి ప్రాణాలు తీసింది. ఈ ఘటన మెదక్ జిల్లా రామాయంపేట మండలం ధర్మారం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన దొమ్మాట భాను(24) డిగ్రీ పూర్తి చేసి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి రూ.2 లక్షల దాకా నష్టపోయాడు. దీంతో మనస్తాపం చెంది మూడు రోజుల క్రితం తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గమనించిన కుటుంబీకులు వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్ తెలిపారు.

164 కిలోల గంజాయి, 1.65 కిలోల గంజాయి చాక్లెట్లు సీజ్

» వేర్వేరు కేసుల్లో ఏడుగురి అరెస్టు



విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిక పెరుమాళ్, ఏసీపీ శ్రీనివాసరావు

హైదరాబాద్ సిటీ, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఒడిసా నుంచి హైదరాబాద్‌కు గుట్టుగా గంజాయి తరలిస్తున్న రెండు అంతర్రాష్ట ముఠాలకు చెందిన ఆరుగురిని హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 164 కిలోల గంజాయి, మూడు కార్లు, ఓ బైక్, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మి పెరుమాళ్ సీసీఎస్‌లో ఆదివారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ మొత్తంలో గంజాయి దిగుమతి అవుతుందనే సమాచారంతో దాడి చేసిన పోలీసులు ఓ ముఠాను పట్టుకుని వారి వద్ద వంద కిలోల గంజాయిని సీజ్ చేశారు. కామారెడ్డి జిల్లా పిట్లాంకు చెందిన ధారావత్ రవి, మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన సయ్యద్ బహదూర్, ఆనంద్ రామ్‌జీ కదమ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ప్రధాన నిందితుడు ధారావత్ రవి ఇటీవల ఒడిశా వెళ్లి అక్కడ ఓ రైతు దగ్గర 100 కిలోల గంజాయి కొనుగోలు చేశాడు. దానిని 32 ప్యాకెట్లుగా మార్చి బహదూర్, ఆనంద్ రామ్‌జీ సహకారంతో కారులో హైదరాబాద్‌కి తరలించి పోలీసులకు పట్టుబడాడు. మరో కేసులో ఇదే తరహాలో ఒడిసా నుంచి నగరానికి గంజాయి తీసుకొచ్చిన హైదరాబాద్‌కు చెందిన షేక్ సర్వేజ్, అబ్దుల్ రవూఫ్, మహ్మద్ అన్వర్ అరెస్టయ్యారు. వారి నుంచి 64 కిలోల గంజాయిని చేసుకున్నారు. ఆసిఫ్‌నగర్‌కు చెందిన షేక్ పర్వేజ్ గతంలో రాజమండ్రి జైలులో శిక్ష అనుభవించాడు. ఇటీవల బయటికొచ్చిన పర్వేజ్ ఒడిసా వెళ్లి జైలులో అతనికి పరిచయమైన గంజాయి రైతు దీపక్‌ను కలిశాడు. దీపక్ నుంచి 64 కిలోల గంజాయి తీసుకుని రవూఫ్, అన్వర్‌తో కలిసి హైదరాబాద్‌కు తీసుకొచ్చి పోలీసులకు చిక్కాడు. మరో కేసులో యూపీ నుంచి హైదరాబాద్‌కు గంజాయి చాక్లెట్లు తీసుకొచ్చి విక్రయిస్తున్న వ్యక్తిని శేరిలింగంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద 1.65 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ పరిధిలో పార్టీలు, ఈవెంట్లలో తనిఖీలు చేసిన ఎక్సైజ్ పోలీసులు 8 మత్తు పదార్థాల ప్యాకెట్లను సీజ్ చేశారు.

గంజాయి రహిత రాష్ట్రమే ప్రభుత్వ లక్ష్యం



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

సుల్తానాబాద్, జూన్ 16: డ్రగ్స్, గంజాయిరహిత రాష్ట్రమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క అన్నారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి సమీపంలోని రైస్‌మిల్లులో జరిగిన చిన్నారి హత్యాచారం నేపథ్యంలో ఆదివారం మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి రైస్‌మిల్లును పరిశీలించారు. అనంతరం మంత్రి సీతక్క విలేకరులతో మాట్లాడుతూ గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం మూలంగా రాష్ట్రంలో ఇలాంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయని, రెండు రోజుల క్రితం పెద్దపల్లి జిల్లాలో జరిగిన చిన్నారి ఉదంతం అందరి హృదయాలను కలిచివేసిందన్నారు. గంజాయిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతుందని అన్నారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలు సేవించిన వారు ఆ మత్తులో అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. రైస్‌మిల్లులో కూడా మత్తు సేవించడం వల్లనే బీహార్‌కు చెందిన కార్మికుడు బాలికను ఎత్తుకెళ్లి చంపేశాడని అన్నారు. తల్లిదండ్రుల వద్ద నిద్రపోతున్న బాలికను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి చంపేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి, తనతోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారన్నారు. సీఎం ఆదేశాలతో తాము ఈ ప్రాంతానికి వచ్చామని, బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పోలీస్ అధికారులు తమ పనితనాన్ని మరింత పెంచుకోవాలని, పెట్రోలింగ్ వ్యవస్థను విస్తృతంగా నిర్వహించుకోవాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి మత్తుకు బానిసలైన వారిని గుర్తించి, పనిపాటా లేకుండా మత్తులో మునిగితేలుతున్న వారు ఎక్కడ ఉన్నా వెతికిపట్టి వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. నేర ప్రవృత్తి ఉన్న వారిపై నిఘా పెంచాలని, వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థను ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తుందన్నారు.

ఘనంగా దుర్గా దేవి ఆలయ వార్షికోత్సవం


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

కోరుట్ల, జూన్ 16: పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ నిర్మించిన దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించారు. వేదపండితులు పాలెపు రాంశర్మ, వినయ్ శర్మ మంత్రోచ్చారణల మధ్య సాగింది. అర్చకుడు అమ్మవారికి అర్చన అభిషేకం నిర్వహించారు. గణపతి హోమం, చండిహవన కార్యక్రమాలను నిర్వహించగా కాలనీకి చెందిన మహి ళలు విష్ణుశాస్త్ర, లలిత శాస్త్ర నామ, దుర్గాద్వాత్రింశ నామ శోత్ర పారాయణం చేశారు. అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు మొక్కులు చెల్లించుకొని అన్న ప్రసాదం స్వీకరించారు.

ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

మానకొండూర్, జూన్ 16: మండలంలోని కెల్లేడు గ్రామానికి రావుల చంద్రమౌళి (55) అనే వ్యక్తి ఆదివారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రమౌళి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం తన పొలం వద్ద ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారిపై హత్యాచార ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్న ప్రభుత్వం

- బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం
- రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క


ఘటనపై సీపీ ద్వారా వివరాలు తెలుసుకుంటున్న మంత్రులు

సుల్తానాబాద్, జూన్ 16: సుల్తానాబాద్ రైస్ మిల్లుల ప్రాంతంలో ఆరేళ్ల చిన్నారిపై హత్యా చార ఘటనను రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సుల్తానాబాద్ ప్రాంతంలోని ఓ రైస్ మిల్లులో జరిగిన ఘటనను తెలుసుకోవడానికి మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు విజయరమ ణారావు, మక్కాన్‌సింగ్ తదితరులు ఆదివారం సుల్తానాబాద్‌కు వచ్చారు. ఘటనా స్థలాన్ని, రెండు రైస్ మిల్లులను పరిశీలించారు. కార్మిక దంపతులు నిద్రించిన స్థలాన్ని, నిందితుడు చిన్నారిని భుజాన వేసుకొని ఎత్తుకుపోయిన దారిని, నేర ప్రదేశాన్ని, మృతదేహం పడేసిన స్థలాన్ని వారు పరిశీలించారు. నేర ఉదంతం, నిందితుడిని పట్టుకున్న వైనం గురించి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసు, పెద్దపల్లి డీసీపీ చేతన, ఏసీపీలు రమేష్, కృష్ణ తదితరులు మంత్రులకు వివరించారు. అనంతరం మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు విలేకరులతో మాట్లాడుతూ మిల్లులో పనిచేస్తున్న దంపతుల ఆరేళ్ల పాపను నిద్రలో నుంచి ఎత్తుకెళ్లిన నిందితుడు అత్యాచారం చేసి, హత్య చేసిన సంఘటన అందరినీ కలచివేసిందని, ఇది మానవ ప్రపంచం క్షమించరానిదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా వ్యవహరించిందని, సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ నిందితుడుని కఠినంగా శిక్షించేలా, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ఆదేశాలు జారీచేశారన్నారు. ఆరేళ్ల పసిపాపను అతిక్రూరంగా చంపిన వ్యక్తి బీహార్‌కు చెందినవాడని, ఈ సంఘటన జరిగిన వెంటనే పోలీసులు అప్రమత్తమై పెద్దఎత్తున తనిఖీలు చేశారని, చివరకు నిందితుడిని పట్టుకున్నారని మంత్రి వివరించారు. చిన్నారిని ఎత్తుకుపోయిన గంటలోనే అత్యాచారం, హత్య జరిగిపోయిందని, అయినా ఆ గంట సమయంలో కూడా పెద్దఎత్తున గాలింపు చర్యలు, పాప ఆచూకీ ప్రయత్నాలు జరుగుతున్న సందర్భంలోనే చిన్నారి మృతదేహం లభ్యమైందని, ఇది అత్యంత బాధాకారమని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో సంఘటన సమాచారాన్ని తెలుసుకోవడానికి సోదరి మంత్రి సీతక్కతో కలిసి తాను సుల్తానాబాద్ వచ్చామని తెలిపారు. సంఘటన స్థలాన్ని స్వయంగా చూశామని, జరిగిన ఘోరం గురించి సీపీ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నామని అన్నారు. అయితే ఘటన జరిగిన తర్వాత ఎక్కడా కూడా ఆలస్యం కాకుండా పోలీసులు పాప ఆచూకీ కోసం ప్రయత్నించారని, కానీ దురదృష్టవశాత్తు కిరాతకంగా చిన్నారి హత్యకు గురైందని అన్నారు. ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని వెనువెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

● నిందితుడిపై చట్టపరంగా శిక్ష..

చిన్నారిని అతికిరాతకంగా చంపిన మానవ మృగానికి చట్టపరంగా తగిన శిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ మేరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అందుబాటులో ఉన్న ఆధారాలతో చట్టపరంగా నిందితుడిపై చర్యలకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హత్యకు గురైన చిన్నారి తల్లిదండ్రులను కూడా కలిసి వారి నుంచి వివరాలు తెలుసుకుంటామని చెప్పారు.

● ప్రభుత్వ పరంగా చేయూత..

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, ప్రభుత్వం ద్వారా అందవలసిన ప్రయోజనాలను వారికి కల్పిస్తామని మంత్రులు శ్రీధర్‌బాబు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు ఆధ్వర్యంలో మిల్లు ఓనర్‌తో తక్షణ సాయంగా ఐదున్నర లక్షల రూపాయలు ఇప్పించారని, అలాగే ప్రభుత్వం ద్వారా తక్షణ ఎక్స్‌గ్రేషియా కింద మరో రెండున్నర లక్షల రూపాయలను ఇస్తున్నామని వివరించారు. దాంతో పాటు బాలిక తండ్రికి ప్రభుత్వ పరంగా ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, వారి ఏడాది వయస్సు గల మరో చిన్నారి భవిష్యత్తుకు సంబంధించిన బాధ్యతలను కూడా ప్రభుత్వం చూస్తుందని వివరించారు. కాగా మంత్రుల వెంట ఎమ్మెల్యేలు విజయరమణారావు, మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్, రామగుండం సీపీ శ్రీనివాసు, డీసీపీ చేతన, పెద్దపల్లి, రామగుండం ఏసీపీలు కృష్ణ, రమేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్‌రావు, అన్నయ్యగౌడ్, పన్నాల రాములు, సారయ్యగౌడ్, మహేందర్, సతీష్, అబ్బయ్య, కిషోర్, రైస్‌మిల్లర్లు అశోక్, పల్లా మురళి, కేశవరావు, మారుతి, ప్రసాద్, రాజేశ్ ఉన్నారు.

నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు

- ముస్తాబైన బిజిగిరిషరీఫ్ దర్గా
- మూడు రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు

జమ్మికుంట రూరల్, జూన్ 16: మండలంలోని బిజిగిరిషరీఫ్‌లో బక్రీద్ సందర్భంగా ప్రారంభమయ్యే ఉర్సు ఉత్సవాలకు హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి దర్గా ముస్తాబైంది. కులమతాలకతీతంగా పెద్ద సంఖ్యలోభక్తులు దర్గాను సందర్శించి ప్రార్థనలు చేయనున్నారు. పవిత్ర మక్కాను సందర్శిస్తే ఎంతటి పుణ్యం ప్రాప్తిస్తుందో ఇంకుషావళి దర్గాను సందర్శిస్తే అంతటి పుణ్యం దక్కుతుందని పూర్వీకులు చెప్పేవారు. ఇంకుషావళి దర్గాలో సోమవారం నుంచి బుధవారం వరకు ఉర్సు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం ముతావళి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

● దర్గా ప్రాశస్త్యం..

బిజిగిరిషరీఫ్ దర్గాను 11వ శతాబ్దంలో నిర్మించారు. 864ఏళ్ల సుదీర్ఘ చరిత్ర గల దర్గాలో హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి రహ్మతుల్లాహ్ ఆలై, ఆయన సోదరుడు హజ్రత్ సయ్యద్ అజ్మత్‌షావళి, వీరి కుమారులు హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావళి, హజ్రత్ సయ్యద్ అక్బర్‌షావళి సమాధులున్నాయి. జమ్మికుంట పట్టణానికి తొమ్మిది కిలోమీటర్ల దూరంలో విశాలమైన గుట్టలు, ప్రకృతి రమణీయతల ప్రాంతంలో ఈ దర్గా ఉంది. ఇస్లాంతో పాటు అల్లాహ్ సందేశాన్ని దివ్య ఖురాన్‌లోని సూక్తులను వివరిస్తూ అరబ్ దేశం నుంచి వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ హజ్రత్ ఇంకుషావళి బిజిగిరిషరీఫ్‌కు చేరుకున్నాడు. మానవత్వమే విశ్వమతమని చాటే ఇంకుషావళి జీవితకాలం మొత్తాన్ని ఇక్కడే గడిపారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని ఏటా జిల్‌హజ్ మాసంలో 17/06/2024 నుంచి మూడు రోజుల పాటు ఉర్సు నిర్వహిస్తారు. నిష్టతో ఉత్సవాల్లో పాల్గొనే భక్తుల కోర్కెలు ఇంకుషావళి తీరుస్తారని ప్రసిద్ధి.

● ఉత్సవాల్లో భాగంగా..

ఉర్సు ఉత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం గుసుల్ షరీఫ్ కార్యక్రమం నిర్వహిస్తారు. దర్గా ముతావళి మహ్మద్, దర్గా కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో చాదర్‌గుల్ కార్యక్రమంలో భాగంగా దర్గా ముజా వర్లు చాదర్లతో సమాధులను అలంకరిస్తారు. బక్రీద్ పర్వదినంలో ముఖ్య ఘట్టమైన షరీఫ్(గ్రంధలేపనం)కు మొళ్లపల్లె, పెద్ద బిజిగిరిషరీఫ్ గ్రామాల నుంచి మేళతాళాల మధ్య సంధల్‌ను ఊరేగింపుగా తీసుకువచ్చి సమాధులకు అలంకరిస్తారు. మహ్మద్ ప్రవక్త ఉపదేశాలను ఆలపిస్తూ ఖవ్వాలి జరుపుతారు. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన పర్వీన్ షాహదతి, నాందేడ్‌కు చెందిన మహ్మద్ సలీమ్‌పాషా బృందం ఖవ్వాలి ఆలపించనున్నారు.


ఉత్సవాలకు ముస్తాబైన సయ్యద్ ఇంకుషావళి దర్గా

● దర్గా కమిటీ ఆధ్వర్యంలో..

దర్గా కమిటీ ఆధ్వర్యంలో దర్గా, మినార్లు, చారిత్రక కట్టడాలకు రంగులు వేయించారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, వైద్యం, విద్యుత్, వసతి సౌకర్యాలను దర్గా కమిటీ సభ్యులు ఆదివారం పరిశీలించారు. మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ కనుమళ్ల విజయ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ తదితరులు హాజరుకానున్నారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య


సంతోష్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, జూన్ 16: ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో పచ్చకొంతుల సంతోష్ (35) అనే పురోహితుడు ఆదివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు.. సంతోష్ గ్రామంలో పురోహితం చేస్తూ భార్యాపిల్లలను పోషిస్తుండేవాడు. ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్న సంతోష్ జైలు నుంచి బయటకు వచ్చి హైదారాబాద్‌లో ఉంటున్నాడు. అక్కడ పురోహితం చేస్తూ ఒంటరిగా ఉంటూ జల్సాలకు అలవాటు పడ్డాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవడంతో పాటు కుటుంబ సభ్యులతో గొడవలు జరుగుతున్నాయి. పలు మార్లు పంచాయితీ నిర్వహించి పద్ధతి మార్చుకోవాలని పెద్దలు మందలించినా మార్పు రాలేదు. తల్లిదండ్రుల నుంచి వచ్చే ఆస్తి విషయంలో సంతోష్‌కు ఆ కుటుంబ సభ్యులతో తగదా చోటు చేసుకుంది. ఆదివారం హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వచ్చిన అయన కుటుంబ సభ్యులతో గొడవకు దిగాడు. భయంతో కుటుంబ సభ్యులు పాత ఇంటి నుంచి కొత్త ఇంటికి వెళ్లిపోయారు. ఓ వైపు ఆర్థిక ఇబ్బందులు, మరో వైపు కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన సంతోష్ పాత ఇంట్లో దూలానికి ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఫైటింక్లయిన్‌కాలనీ, జూన్ 16: సుల్తానాబాద్ రైస్ మిల్‌లో ఆరేళ్ళ చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని పీవోడబ్ల్యు నాయకురాలు పద్మ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఇఫ్టు కార్యాలయ ఆవరణలో చిన్నారి హత్యకు నిరసనగా నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. బీహార్‌కు చెందిన యువకుడు ఆరేళ్ళ చిన్నారిని ఎత్తుకెళ్ళి లైంగిక దాడి చేసి, హత్య చేసిన ఘటన తీవ్రమైనదని, సమాజం తలదించుకునే ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. రైస్ మిల్‌లో పనిచేస్తున్న కూలీలకు అవసరమైన వసతులు లేవని, మాదకద్రవ్యాలు కారణంగా ఈఘటనకు చోటు చేసుకున్నట్లు తెలుస్తున్నదని పద్మ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల కారణంగా నేరాలు జరుగుతున్న విషయంపై ప్రభుత్వం దృష్టిపెట్టి వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు.

నేడు ఎన్టీపీసీలో విద్యుత్ ప్రజావాణి

జ్యోతినగర్, జూన్ 16 : మేడిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగదారుల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎన్‌పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆరెపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10 గంటలకు వీకే రామయ్య కాలనీలో మేడిపల్లి సబ్‌స్టేషన్‌లోని సెక్షన్ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఈ పరిధిలోని వినియోగారులు పాల్గొని విద్యుత్ సంబంధ సమస్యలను తెలియజేయాలని ఏఈ కోరారు. 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు.

కాంట్రాక్టు కార్మికుడి అదృశ్యం

జ్యోతినగర్, జూన్ 16 : ఎన్టీపీసీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్న అట్లా శ్రీనివాస్(39) అదృశ్యమయ్యాడు. మే 31న డ్యూటీకి వెళ్తున్నాని చెప్పి బయటకు వెళ్లిన శ్రీనివాస్ తిరిగి ఇంటికి రాలేదు. శ్రీనివాస్ భార్య రేణుఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్టీపీసీ ఏఎస్ఐ తిరుపతి తెలిపారు.

వేములవాడలో భక్తుల సందడి

వేములవాడ టౌన్, జూన్ 16: వేమలవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో రాజన్న ఆలయ ప్రాంగణం రద్దీగా మారింది. భక్తులు ఉదయం కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు పార్వతిపరమేశ్వరులను దర్శించుకొని తరించారు.అనంతరం కోడెమొక్కు చెల్లించుకొని అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈవో రామకృష్ణ నేతృత్వంలో ఆలయ ప్రోటోకాల్ పీఆర్వో సిరిగిరి శ్రీరాములు, సూపరింటెండెంట్‌లు అల్లి శంకర్, సంకెపల్లి పవన్ కుమారు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాగా, రాజన్న ఆలయానికి వచ్చి ఓ బాలుడు మోకాళ్లపై ఆలయ ప్రధాన మెట్లు ఎక్కుతూ వచ్చిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

కొండగట్టులో మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ

మల్యాల, జూన్ 16: మధ్యప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి ఆదివారం కొండగట్టు అంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన నరహరి కుటుంబ సభ్యులతో కొండగట్టుకు రాగా ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించగా అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సునీల్, సీనియర్‌అసిస్టెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

రేపు ఉమ్మడి జిల్లా లీగ్స్ క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు

కరీంనగర్‌స్పోర్ట్స్, జూన్16: కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా టుడే లీగ్స్‌క్రికెట్ జట్టు ఎంపిక పోటీలను మంగళవారం నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని క్రికెట్ అసోసియేషన్ కార్యాలయం నెట్స్‌లో ఉదయం 7.30గంటల నుంచి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి.ఆగంరావు, ఎన్.మురళీధర్‌రావు, ఉపాధ్యక్షుడు కె.మహేందర్‌గౌడ్, పి మనోహర్‌రావులు తెలిపారు. పోటీల్లో పాల్గొనుటకు ఆసక్తిగల క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం, ఎస్ఎస్‌సీ మెమో, బోనోఫైడ్, ఆధార్‌కార్డు, రెండుపాస్ పోటో సైజ్ ఫోటోలు, స్వంత క్రికెట్ కిట్, పూర్తి యూనిఫాంతో హాజరుకావాలని తెలిపారు. 28సంవత్సరాల లోపు వయస్సుగల క్రీడాకారులు ఇందులో పాల్గొనవచ్చని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే టుడేలీగ్స్ జట్టు పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 8688768775 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు



టమాట



పచ్చిమిర్చి

కళ్యాణ్‌నగర్, జూన్ 16: ఏం కొనేటట్టు లేదు... ఏం తినేటట్టు లేదు... నాగులో నాగన్న.. ఓ సినిమా పాట నిజమవుతోంది. రోజురోజుకు కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతుండడంతో సామాన్యులకు దడ పడుతోంది. ఆదివారం కూరగాయల ధరలు చుక్కలనంటాయి. గోదావరిఖని మార్కెట్‌లో కిలో పచ్చిమిర్చి రూ.160 ధర పలుకగా టమాట సెంచరీకి చేరువలో రూ.80కిలో చేరుకుంది. బీరకాయలు కిలో రూ.120, చిక్కుడు కాయలు రూ.140, బెండకాయలు రూ.60, దొండ కాయలు రూ.60, వంకాయ రూ.80, క్యాలీఫ్లవర్ రూ.100, క్యాబేజీ రూ.60, క్యాప్సికమ్ రూ.160, సోరకాయ రూ.120, క్యారెట్ రూ.80, అలిచంత రూ.80 ధర పలుకగా ఆకు కూరలు కూడా ధరల్లో దూసుకు పోతుంది. కొత్తిమీర కిలో రూ.300, పుదీన రూ.400, తోటకూర రూ.50, గోంగూర రూ.80, పాలకూర రూ.120 ధర పలుకుతుంది. చిత్తూరు జిల్లా మదెనపల్లి నుంచి టమాట రోజుకు గోదావరిఖని మార్కెట్ కు నాలుగు నుంచి ఆరు డీసీఎం వ్యాన్ల లోడ్‌లను దిగుమతి చేసుకునే వారు. కానీ ఇప్పుడు రెండు లోడ్లు కూడా రావడం లేదు. నిన్న మొన్నటి వరకు రూ.20 ఉన్న టమాట ఏకంగా రూ.60 పెరగడంతో సామాన్య ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మధ్యప్రదేశ్ నుంచి మిర్చి, క్యాబేజీ, బీరకాయతో పాటు ఇతర కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నారు. అక్కడ కూరగాయల సాగు తగ్గిపోవడంతో మిర్చిరేటు రూ.80 ఉండగా ఒకేసారి రూ.160కి పెరిగింది. జిల్లాలో కూడా వర్షాలులేక రైతులు కూరగాయలు సాగు చేయడం లేదు. గోదావరిఖని చుట్టు పక్కల ప్రాంతాలైన బేగంపేట, లక్కారం, లొంకేశ్వరం, అప్పన్నపేట, ముత్తారం వంటి ప్రాంతాల నుంచి ఖని మార్కెట్‌కు రైతులు కూరగాయాలు తీసుకువచ్చేవారు. ఇప్పుడు సాగు లేకపోవడంతో వారు కూడా రావడం లేదు. రోహిణి కార్తె వెళ్లి 20రోజులు గడుస్తున్నా వరణుడు కరుణించడం లేదు. జూన్ మాసంలో వాస్తవానికి కూరగాయల ధరలు తగ్గాల్సి ఉండగా ఏకంగా ధరలకు రెక్కలు రావడంపై హోల్‌సేల్ వ్యాపారులు కూడా కూరగాయలను దిగుమతి చేసుకోవడం లేదు. రేట్లు పెరగడంతో వ్యాపారులకు ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు కూడా అధికం కావడంతో కూరగాయల దిగుమతులు తగ్గించుకున్నారు.

హైదరాబాద్ వద్ద ఉన్న ఒంటి మామిడి నుంచి నిత్యం ఇక్కడికి కూరగాయలను దిగుమతి చేసుకునే వారు. అక్కడనే హోల్ సేల్‌గా ధరలు ఎక్కువగా ఉండడంతో ఇక్కడికి తీసుకువచ్చే సరికి వాటి రేట్లు అధికం కావడంతో కూరగాయల దిగుమతి తగ్గిపోయింది. ఆకుకూరలు కూడా చుక్కలు చూపిస్తున్నాయి. దీంతో వినియో గదారులు కూరగాయలు కొనాలంటేనే భయపడుతున్నారు.

ప్రమాదకరంగా గొయ్యి..

- పట్టించుకోని అధికారులు

పెద్దపల్లి రూరల్, జూన్ 16 : మండలంలోని సబ్బితం గ్రామ రైతులు పంట పొలాల వైపు వెళ్లే డి-83 కెనాల్ కాలువ వెంబడి వెళ్లే రహదారి పక్కకు పెద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ప్రస్తుతం భూముల సాగు సమయంలో నిరంతరం రైతులు ఇదే దారిపై వెళ్తున్నారు. ఈ సమయంలో కెనాల్ కాలువ వచ్చిన, వర్షాలు భారిగా కురిసిన కూడ ఉన్న రోడ్డు పూర్తిగా ధ్వంసమయ్యే పరిస్థితి నెలకొంది. గత కొంతకాలంగా ఎస్సారెస్పి అధికారులకు రైతులు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామ రైతులు ఆరోపిస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు రైతుల సమస్యపై దృష్టి సారించి ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని సబ్బితం రైతులు కోరుతున్నారు.



ప్రమాదకరంగా మారిన దారి



బస్టాండ్‌లో తిరగని ఫ్యాన్లు

ఖని బస్టాండ్‌లో సౌకర్యాలు కరువు

కళ్యాణ్‌నగర్, జూన్ 16: కరీంనగర్ రీజయన్‌లో అత్యధికంగా ఆదాయం తీసుకువచ్చే గోదావరిఖని బస్టాండ్‌లో కనీస సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలమయ్యారు. రోజు వేలాది మంది వివిధ రూట్లలో ప్రయాణించే ప్రయాణీకుల కోసం బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించడం లేదు. బస్టాండ్‌లో నెల రోజులుగా ఫ్యాన్లు తిరగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు తిరగకపోయినా పట్టించుకోవడం లేదు. ప్రయాణికులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా స్పందించడం లేదు. వాటిని కనీసం రిపేరు కూడా చేయించడం లేదు. ఈ ప్రాంతంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మంచినీటి సౌకర్యం కూడా లేకపోవడంతో దుకాణాలలో మినరల్ వాటర్‌ను కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ఇప్పటికైనా గోదావరిఖని బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఇసుక లారీలతో తంటాలు

- గుంతలమయంగా ప్రధాన రహదారి
- వర్షం కురిస్తే రాకపోకలకు అంతరాయం

ఓదెల, జూన్ 16 : సుల్తానాబాద్ నుంచి జమ్మికుంటకు వెళ్లే ప్రధాన రహదారి వాహనదారులకు ప్రాణపాయంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన ఇసుక క్వారీల వల్ల బాయమ్మపల్లి, ఇందుర్తి, గుంపుల శివారు వరకు నాలుగు కిలోమీటర్ల పొడవున బీటి రోడ్డు ఆనవాళ్ల లేకుండా పూర్తిగా గుంతలమయంగా మారింది. దీంతో రాత్రింబవళ్లు వెళ్లే వాహ నదారులకు ఈ రోడ్డుపైన ఎప్పుడు ఏం జరుగుతుందో ఆందోళన మధ్య ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. భారీ వాహనాలతో ఈ రోడ్డు నుంచి అక్రమ ఇసుక రవాణా కొనసాగడం వల్ల బీటీ రోడ్డు పూర్తిగా శీతలమైంది. అప్పుడు ఎవరు పట్టించుకోకపోవడంతో ఏడాది పాటు ఈ రోడ్డు గుంతలమయంగానే మిగిలింది. ప్రస్తుతం వర్షాలు ఊపందుకున్నట్లయితే వాహనాలతో పాటు కనీసం నడిచి వెళ్లడానికి కూడా ఈ రోడ్డు ఎవరికి ఉపయోగపడే పరిస్థితి లేదు. ఇసుక లారీలవల్ల ధ్వంసమైన రోడ్డు ప్రస్తుతం అందరికీ నరకప్రాయంగా మారింది. ఇప్పటికి ఈ రోడ్డుపై వెళుతున్న ద్విచక్ర వాహనదారులు గుంతలు దాటే క్రమంలో ప్రమాదాల బారినపడి గాయాలపాలైన సందర్భాలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో కనుకుల మూలమలుపు నుంచి గుంపుల వరకు దాదాపు రూ.16కోట్లు నిధుల వ్యయంతో రోడ్డు పూర్తిచేయాల్సి ఉంది. ప్రస్తుతం రోడ్డు బాయమ్మపల్లి శివారు వరకు పూర్తికాగా, నిధుల కొరత వల్ల అక్కడే నిలిచిపోయినట్లు తెలుస్తోంది.అనంతరం ఎన్నికల కోలాహలం, మరోపక్క అక్రమ ఇసుక దందాలవల్ల నాలుగు కిలోమీటర్ల పొడవునా రోడ్డు నిర్మాణాన్ని పట్టించుకోలేదు. ఇక గుంతలుగా మారిన రోడ్డు నుంచి బస్సులు, ద్విచక్ర వాహనదారులు ప్రయాణించాలంటే నరకాన్ని చూస్తున్నారు. ఇక రోడ్డు పరిస్థితి అలాగే ఉన్నట్లయితే జమ్మికుంట వైపునుంచి సుల్తానాబాద్‌కు, ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ఆర్టీసీ బస్సులు రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయి. వర్షాలు ఉధృతం కాకముందే వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తిచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



గుంతలమయంగా మారిన గుంపుల రోడ్డు

యువతి వివాహానికి వాకర్స్ ఆర్థిక సాయం

కోల్‌సిటీటౌన్, జూన్ 16: ఆరోగ్యం కోసం మొదలెట్టిన నడక ఆపన్నుల పాలిట అండగా నిలబడింది. సేవా దృక్పథంతో ముందడుగు వేస్తూ ఔదార్యాన్ని చాటుకున్నది గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వాకర్స్ అసోసియేషన్. మూడు దశాబ్దాలకుపైగా స్టేడియం బాయ్‌గా పని చేస్తున్న ఇంతియాజ్ కూతురు వివాహానికి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.లక్ష ఆర్థిక సహాయం అందించింది. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి రఘు నేతృత్వంలో సుమారు 150మంది సభ్యుల సహకారంతో సేకరించిన లక్ష రూపాయాలను ఆదివారం స్టేడియం ఆవరణలో ఇంతియాజ్ భార్య, కూతురుకు అందజేశారు. అలాగే 75 కిలోలు బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అసోసియేషన్‌లో ఉన్న రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఆర్మీమిత్రుల, పోలీస్ సిబ్బంది, వ్యాపారస్తులు, రిటైర్డ్‌సింగరేణి కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులు తదితరులు స్వచ్చందంగా ముందుకు వచ్చి సహాయం అందించారని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ఇంతియాజ్ భార్య, కూతురుకు అందజేస్తున్న వాకర్స్



ఈనెల 27న బ్రెస్ట్ స్క్రీనింగ్ పరీక్షలు

ఫైటింక్లయిన్‌కాలనీ, జూన్ 16: ఈనెల 27న గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో బ్రెస్ట్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆర్జీ-2 ఏరియా అధికార ప్రతినిధి రాజేంద్రప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ కోసం ఈపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, సింగరేణి వైద్య విభాగాల ఆధ్వర్యంలో 27వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 45 ఏళ్ళు పైబడిన మహిళా ఉద్యోగినిలు, ఉద్యోగుల కుటుంబాలకు చెందిన మహిళలకు పరీక్షలు జరపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ స్క్రీనింగ్ పరీక్షల కోసం ఈనెల 24 నుంచి 25వ తేదీ వరకు ఏరియా హాస్పిటల్ 25వ రూంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని రాజేంద్రప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు.

గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

ఫైటింక్లయిన్‌కాలనీ, జూన్ 16: ఈనెల 20న ఆర్జీ-2 ఏరియా పరిధిలో గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఏరియా జీఎం సూర్యనారాయణ ప్రకటనలో పేర్కొన్నారు. 2023 సంవత్సరంలో 100లోపు మస్టర్లు ఉన్న ఉద్యోగులు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. ఆర్జీ-2 ఏరియాలో 2003 సంవత్సరంలో మొత్తం 67 మంది ఉద్యోగులు 100 మస్టర్లు పూర్తి చేయలేదని తెలిపారు. ఓసీపీ-3లో 16 మంది, వకీల్‌పల్లె గనిలో 37 మంది, 7ఎల్ఈపీ గనిలో ఓసీపీ-3 సీహెచ్‌పీల్లో 14 మంది ఉన్నట్టు తెలిపారు. గైర్హాజరు ఉద్యోగుల్లో వారసత్వ ఉద్యోగాల ద్వారా ఎన్నికైన వారే ఎక్కువగా ఉన్నట్టు తెలిపారు. గైర్హాజరు ఉద్యోగుల జాబితాలో ఉన్న వారు తమ కుటుంబ సభ్యులతో సహా 20వ తేదీ కమ్యూనిటీహాల్‌లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని జీఎం సూర్యనారాయణ ప్రకటనలో పేర్కొన్నారు.

జీడీకే 7ఎల్ఈపీ మృతులకు ఘన నివాళి

ఫైటింక్లయిన్‌కాలనీ, జూన్ 16: జీడీకే 7ఎల్ఈపీ ప్రమాదంలో మరణించిన కార్మికులకు కార్మిక సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఆదివారం గని సమీపంలోని మృతుల స్థూపం వద్ద ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభలో కార్మికులు, పలువురు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు. మృతుల స్థూపానికి పూలమాలలు వేసి మరణించిన కార్మికుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. 7ఎల్ఈపీ ప్రమాదం సింగరేణిలో అతిపెద్ద ప్రమాదమని, ఈప్రమాదం సింగరేణికి మాయని మచ్చని పేర్కొన్నారు. గనిలో నీటి ప్రవాహం చేరడంతో 17 మంది కార్మికులు మృతిచెందినట్టు, 21ఏళ్ళు గడిచినా ఈప్రమాదాన్ని కార్మికవర్గం మరువలేదన్నారు. రక్షణలో నిర్లక్షం కారణంగానే 7ఎల్ఈపీ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణపై సింగరేణి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ నాయకులు జనక్‌ప్రసాద్, నర్సింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాజారత్నం, రవీందర్, సాంబశివరావు, అయిలి శ్రీనివాస్, మాదాసు రామ్మూర్తి, కొంగర రవీందర్, నాగేశ్వర్, కార్మికులు పాల్గొన్నారు.



మృతులకు నివాళులు అర్పిస్తున్న యూనియన్ల నాయకులు

రక్షణ వైఫల్యానికి 17 మంది బలి : బీఎంఎస్

సింగరేణి యాజమాన్యం రక్షణలో విఫలమైన కారణంగా 17 మంది కార్మికులు బలైనట్టు బీఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ప్రకటనలో పేర్కొన్నారు. 2003 జూన్ 16న మొదటి షిఫ్టులో గనిలో నీటి ప్రవాహం రావడంతో 17 మంది కార్మికులు మరణించడం సింగరేణి చరిత్రలో చీకటిరోజని పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు అఖిల భారతీయ కదాన్ మజ్దూర్ సంఘ్ జాతీయ రక్షణ కమిటీ దర్యాప్తు చేసి అధికారుల నిర్లక్షం కారణంగా ప్రమాదం జరిగిందని నిర్ధారించినట్టు సత్తయ్య పేర్కొన్నారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీలో బాధ్యులుగా తేలిన వారికి శిక్షించాలని ఆదేశాలు వచ్చినా యాజమాన్యం పట్టించుకోలేదని సత్తయ్య తెలిపారు. సింగరేణి రక్షణలో అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉన్నదని, ఇప్పటికీ రక్షణ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉన్నట్టు సత్తయ్య పేర్కొన్నారు.

ఆపరేటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సకాలంలో హాజరుకావాలి : జీఎం

రామగిరి, జూన్ 16: ఈపీ ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్ పరీక్షలకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు ప్రకటనలో పేర్కొన్నారు. సెంటినరీకాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయని తెలిపారు. అంతర్గత అభ్యర్థుల నుంచి ప్రతిభ కనబర్చిన వారిని ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఈ పరీక్షలు పూర్తి పారదర్శకంగా జరుగుతాయని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి జరిగే పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అంతర్గత అభ్యర్థులు సకాలంలో స్టేడియానికి చేరుకోవాలని జీఎం సుధాకర్‌రావు ప్రకటనలో పేర్కొన్నారు.

'ప్రైవేట్ విద్యాసంస్థల సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి'

పెద్దపల్లిటౌన్, జూన్ 16: ప్రైవేట్ విద్యాసంస్థల బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిబ్బందికి కనీస హక్కులు అమలయ్యేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఏడాదిలో పనిచేసిన పది నెలలకే కాకుండా 12నెలల వేతనం చెల్లించాలన్నారు. ప్రతి నెల రెండు సెలవులు ఇవ్వాలని, అదనపు సమయం పని చేయించుకుంటే గంటకు వంద రూపాయలు చెల్లించాలని కోరారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కోకన్వీనర్ గాండ్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలి

ఎలిగేడు, జూన్ 16: ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మనం అందరం పాటుపడాలని జిల్లా పద్మశాలి అడక్ కమిటీ అధ్యక్షుడు వల్స నీలయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, జిల్లా పద్మశాలి అడహక్ కమిటీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద వారికి వైద్యసేవలు అందించాలనే దృక్పథంతో మెడికవర్ ఆసుపత్రిని సంప్రదించి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

శిబిరంలో 320 మందికి బీపీ, షుగర్, ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించి సీనియర్ వైద్యులచే మందులు ఇప్పించామని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రి డాక్టర్లు వేముల సత్యనారాయణ, ఆసుపత్రి హెడ్ గుర్రం కిరణ్‌లు మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు మెడికవర్ అందుబాటులో ఉన్నాయని సెలవు రోజుల్లో కూడా సంసిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడహక్ కమిటీ సభ్యులు రవీందర్, మామిడాల రమేష్, లక్ష్మీపతి, పర్ష రమేష్, పొరండ్ల కుమార్, దూడం వీరేశం, పెగడ కిషన్, చందు, లింగమూర్తి, పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్‌కు గోల్డ్ మెడల్



ఫొటోగ్రాఫర్ ఉప్పు సదయ్యకు మెడల్ అందజేస్తున్న నిర్వాహకులు

ఓదెల, జూన్ 16: హిమాచల్‌ప్రదేశ్‌లో జాతీయ ఫొటోగ్రఫీ, వర్క్‌షాప్ నిర్వహించగా ఇక్కడ తీసిన ఫొటోకు కొలనూర్‌కు చెందిన ఉప్పు సదయ్య (ముత్యం)కు గోల్డ్ మెడల్ సాధించాడు. దేశంలోని నలుమూలల నుంచి సిగ్మా అకాడమి ఫొటోగ్రఫీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీలో మెళకువలు నేర్పేందుకు వర్క్‌షాప్ నిర్వహించారు. అనంతరం ఫొటో షూట్‌లో స్పాట్ కాంపిటేషన్ పోటీలు నిర్వహించారు. ఇందులో సదానందం తీసిన ఫొటోగ్రఫీకి ఓపెన్ కేటగిరిలో బంగారు పతకం వచ్చింది. కులుమనాలి పరిసర ప్రాంతాల్లో జూన్6 నుంచి 11వరకు పోటీలు నిర్వహించగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 40మంది ఫొటోగ్రాఫర్లు హాజరయ్యారు. హైదరాబాద్‌లో శనివారం రాత్రి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి సదయ్యకు గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

ప్రమాదవశాత్తు కూలిన ఇల్లు

పెద్దపల్లి రూరల్, జూన్ 16: మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన నేరువెట్ల రాజయ్య అనే వ్యక్తి ఇల్లు ఆదివారం ప్రమాదవశాత్తు కుప్పకూలింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి ముందు ఉన్న రేకులు కుప్పకూలినట్లు తెలిపారు. కూలిన సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణపాయం తప్పిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే ఇందిరమ్మ పథకాన్ని వర్తింపజేయాలని బాధితుడు ప్రభుత్వాన్ని కోరాడు.

ఘనంగా పోచమ్మ బోనాలు

సుల్తానాబాద్, జూన్ 16: మండంలోని నారాయణరావుపల్లి గ్రామంలో ఆదివారం గ్రామస్తులు పోచమ్మ బోనాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామానికి చెందిన కులస్తులందరూ నూతన వస్త్రాలు ధరించి ఉత్సవాలలో పాల్గొన్నారు. మహిళలు బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా కుటుంబ సభ్యులతో కలసి పోచమ్మ ఆలయానికి చేరుకుని తమ బోనాలను అమ్మ వారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కులపెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

● పెద్దపల్లి రూరల్, జూన్ 16 : మండలంలోని అప్పన్నపేటలో శనివారం రాత్రి ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ముదిరాజ్ కులస్థులంతా ఇంటికో బోనం ఎత్తుకొని గ్రామంలోని పలు వీధుల గుండా డప్పుచప్పుళ్ల నడుమ ఊరేగింపుగా పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.

ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి హాజరై బోనమెత్తుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు నీలి సతీష్, లక్ష్మణ్, అనవేని శంకర్, పిడుగు మల్లేష్, నీలి సతీష్, రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కాల్వ శ్రీరాంపూర్, జూన్ 16: కాల్వ శ్రీరాంపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పెండెం నాగేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబానికి మృతుడి స్నేహితులు రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లం సతీష్, ఇరుకుల్ల వీరేశం, క్యాతం సంతోష్, జక్కుల సతీష్ పాల్గొన్నారు.

సూక్ష్మ కళాకారుడికి అవార్డు



సత్యబాపుచారికి అవార్డు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

పెద్దపల్లి రూరల్, జూన్ 16: మండలంలోని పెద్దబొంకూర్ గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ఏలేశ్వరం బాపుచారి జాతీయ అవార్డును అందుకున్నారు. తెలుగు సంస్కృతి సాహితి సేవా సంస్థ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జాతీయ పురస్కారాలను అందించగా మండలంలోని పెద్దబొంకూర్ గ్రామానికి చెందిన ఏలేశ్వరం సత్యబాపుచారి ఒక బియ్యం గింజకు బెజ్జం వేసి 100 సన్నటి రాగి తీగలను ఎక్కించారు. అలాగే మరో బియ్యం గింజకు 85 దారం పోగులు ఎక్కించి కళారూపాన్ని ప్రదర్శించగా అతన్ని తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్టు గుర్తించి ఎంపిక చేశారు. ఆదివారం వరంగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సత్యబాపుచారికి నిర్వాహకులు నంది అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందించి సన్మానించారు.

హత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

జ్యోతినగర్, జూన్ 16: సుల్తానాబాద్ మండలంలో 6 ఏళ్ల బాలికను హత్యాచారం చేసిన కామాంధున్ని కఠినంగా శిక్షించాలని ఐఎన్‌టియుసి అనుబంధ తెలంగాణ మల్టిపుల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పూసాల తిరుపతి డిమాండ్ చేశారు. రైస్ మిల్లులో పని చేసే మహిళా కార్మికురాలి కుమార్తెను కిరాతంగా చంపిన కేసులో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితుడికి ఉరిశిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరుగకుండా పోలీసు యంత్రాంగం కృషి చేయాలన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు.